

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 28 జనవరి 2024 పేజీలు : 04


# ఉరవకొండలో ఉవ్వెత్తున ప్రజానీకం

- చంద్రబాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో హుషారు
- వైసిపి ఎమ్మెల్యేలపై చంద్రబాబునాయుడు ఆరోపణలతో దాడి



మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమానికి హాజరైన ప్రజానీకం, టిడిపి నాయకులు, కార్యకర్తలు





చెత్త మాకు వద్దు అని ప్రజలు అంటున్నారని చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో వైసీపీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించాడు. ఎమ్మెల్యే ప్రయ్యావుల కేశవ్ కూడా తన ప్రసంగంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌పై ఆరోపణలు తీవ్రస్థాయిలో చేయడం గమనించ దగ్గ విషయం.

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

ఉరవకొండలో శనివారం సాయంత్రం జరిగిన బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. ఉరవకొండ సభకు ఉవ్వెత్తున జనం వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. జనం భారీగా రావడం ఒక ఎత్తు అయితే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రసంగానికి కూడా ప్రజల నుంచి మంచి స్పందన రావడం విశేషం. ఉరవకొండ ఎమ్మెల్యేపయ్యావుల కేశవ్‌తోపాటు అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, అనంతపురంపార్లమెంట్ పరిధిలోని ఇతర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఇతర నేతలు తీవ్రంగా కృషి చేసి చంద్రబాబు సక్సెస్ బాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో ఆనందం వెల్లి విరుస్తోంది. ఇదే సమయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధ్యక్షతన శనివారం సయంత్రం ఉరవకొండలో జరిగిన సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలపైన, ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిపైన తన ప్రసంగంలో పలు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వైసీపీ ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలు ఆయన మాటల్లోనే ఇలా ఉన్నాయి..

అక్రమాల్లో విశ్వరూపం చూపిస్తాడు..ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఎక్కడ లే అవుట్ వేసినా ఆయనకు కప్పం కట్టాల్సిందే. చివరకు సెక్యూరిటీ జీతాల్లో కూడా ఆయనకు వాటా ఇవ్వాల్సిందే. తప్పుడు ఎన్ఓసిలు సృష్టించి ఆడ బిడ్డల భూములను విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు కొట్టేశారన్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు ఇన్‌చార్జ్‌గా జగన్‌రెడ్డి నియమించారు. ఈ నియోజకవర్గానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంతే అది టిడిపి ఎమ్మెల్యే కేశవ్ వల్లే. మంత్రి ఉషాశ్రీ చరణ్ కరప్షన్ క్వీన్, 30 కోట్ల విలువైన సుజలాన్ విండ్ పార్క్‌కు చెందిన భూములను డ్రైవర్ పేరుతో పెట్టుకుంది. పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ లేఅవుట్‌లు వేసి ఇష్టాను సారంగా అమ్ముకున్నారు. పేద వారికి ఇచ్చే ఇంటి జాగాల్లో 100 ఎకరాలను రూ.6 లక్షల చొప్పున కొని 25 లక్షల చొప్పునప్రభుత్వానికి అమ్ముకుంది. అందుకే మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను కళ్యాణదుర్గం నుంచి పెనుకొండకు ఇన్‌చార్జ్‌గా మార్చారన్నారు. ఈ ఊర్లో ఉన్న చెత్త ఏ ఊర్లోను బంగారమవ్వదు. చెత్త్తను డంప్‌యార్డుకు పంపిస్తాం అన్నారు. ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిలో మరలా ఫ్యాక్షన్ ఇజాన్ని తీసుకు వచ్చారన్నారు. వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఓ దొడ్డరెడ్డి. పోలీసులను అడ్డుపెట్టుకొని ఎగిరెగిరి పడుతున్నాడు. వడ్డీతో సహాచెల్లిస్తాం. శింగనమలనియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసిన ఎమ్మెల్యేకు సీటే లేకుండా పోయింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు జగన్‌రెడ్డికి కాపు కాశాడు. ఇప్పుడు టికెట్ లేదు పోమంటే తాడేపల్లి ప్యాలెస్‌కు సెల్యూట్ పెట్టి బాయ్‌బాయ్ చెప్పాడన్నారు. గుంతకల్లులో స్టాక్ పాయింటింగ్ పెట్టి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఇసుక అమ్ముతున్నారు. ఎవరు గాలి పీల్చినా కప్పం కట్టాలంటాడు. అనంతపురం ఎమ్మెల్యే రిటైర్‌మెంట్‌కి వచ్చేసి చిల్లర కొట్టుల్లు కొట్టుకుంటున్నారన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు సీఎంలు

## జగన్ పాలనలో కష్టనష్టాలుపడ్డ ప్రతి ఒక్కరూ నాకు స్టార్ క్యాంపెయినర్లే..!

- ❖ కుటుంబాన్ని చీల్చానని నాపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు
- ❖ బాబాయి వివేకాను హత్యచేసి గుండెపోటుగా చిత్రీకరించిన ఘనత జగన్‌ది
- ❖ వైసీపీ నుండి ఎన్నికల్లో పోటీ చేయాలంటే అభ్యర్థులు ఉచ్చపోసుకొంటున్నారు
- ❖ టీడీపీ-జనసేన పొత్తు పెట్టుకోవడంతోనే జగన్ పతనం ప్రారంభమైంది
- ❖ ఓడిపోతామనే అధికారులపై ఒత్తిడితెచ్చి ఓట్లు మార్చేందుకు దిగజారారు
- ❖ వైసీపీ అరాచకాల లెక్కలు వేస్తున్నా వడ్డీ, చక్రవడ్డీతో కలిపి తిరిగిస్తా
- ❖ ఉరవకొండ 'రా కదలిరా' బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు
- ❖ ఉల్లిగడ్డకు ఆలుగడ్డకు తేడా తెలియని సీయంకు వ్యవసాయం ఎలా తెలుస్తుంది?
- ❖ ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేసినంత మాత్రాన వారు నీతిపరులవుతారా అని ఎద్దేవా



**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త**

తనకు ప్రత్యేకించి స్టార్ క్యాంపెయినట్లు ఎవరూ లేరని సైకో జగన్ పాలనలో నష్టనష్టాలు పడ్డ ప్రతి ఒక్కరూ తనకు స్టార్ క్యాంపెయినర్లేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. జగన్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆయన ప్రభుత్వాన్ని శాశ్వితంగా సమాధి చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిదే అధికారమని ఎన్నికల తరువాత వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు. టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' కార్యక్రమం శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన ఉరవకొండలో జరుగగా బహిరంగ సభలో ఆయన గంటపాటు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ అన్న చెల్లెల్లు కొట్టుకొని చెల్లెలు కాంగ్రెస్‌లో చేరి పదవి తీసుకుంటే తన కుటు ంబాన్ని నేను చీల్చుతున్నానని జగన్ మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందని జగన్ వైఖరి చూస్తుంటే భార్యభర్తలు కాపురం చేయకపోయినా నేనే కారణమని చెబుతాడన్నారు. సొంత బాబాయిను హత్యచేసి గుండెపోటుగా చిత్రీకరించిన వ్యక్తి ఎంతకైనా దిగజారుతాడని విమర్శించిన ఆయన వివేకాది గుండెపోటు కాదని గొడ్డలి పోటన్నారు. శ్రీవారికి చెందిన పింక్ డైమండ్ మాయమైందని అది నా ఇంట్లో ఉందని తప్పుడు కేసు పెట్టిన కోడికత్తి డ్రామాల జగన్‌కు కోర్టులో మొట్టికాయలు పడ్డాయన్నారు. వైసీపీపట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేఖతో ఆ పార్టీ నుండి పోటీ చేయాలంటేనే అభ్యర్థులు ఉచ్చపోసుకొంటూ డైపర్లు పెట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని అందుకే ఆరుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు పారిపోయారన్నారు. టీడీపీ-జనసేన పొత్తు పెట్టుకోవడంతోనే జగన్ పతనం ప్రారంభమైందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తమ కూటమేనన్నారు. ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసే అధికారులపై ఒత్తిడితెచ్చి టీడీపీ మద్దతుదారుల ఓట్లు తొలగిస్తున్నాడని జగన్ దెబ్బకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషం, అనంతపురం జిల్లాలో ఉరవకొండ ఈఆర్ఓగా పనిచేసిన జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి సస్పెండ్ అయ్యారన్నారు. వైసీపీ గుండాలు జాగ్రత్తగా ఉండాలన్న చంద్రబాబు చిత్రగుప్తుడి మాదిరి లెక్కలు వేస్తున్నానని అధికారంలోకి రాగానే వడ్డీ, చక్రవడ్డీతో కలిసి చెల్లిస్తానన్నారు. వయసు అనేది తనకు కేవలం నంబరు మాత్రమేనని మీకంటే నాకు ఎక్కువ ఆవేశం ఉందన్న చంద్రబాబు సమయం కోసం ఓపికపడుతున్నానన్నారు. పేదరికంలేని సమాజం చూడాలన్నదే తన లక్ష్యమని 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుపుతానన్నారు. సెల్‌ఫోన్లు రావడానికి, ఐటీ అభివృద్ధి కావడానికి తానే కారణం అన్నారు. కాగా చంద్రబాబునాయుడు సమావేశం అనంతరం పట్టణంలోని బళ్లారి బైపాస్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విడిదిలో ఆయన రాత్రి బసచేశారు.ఆదివారం ఆయన ఇక్కడి నుండి ఉదయం 10 గంటలకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి నెల్లూరి జిల్లా కనుపర్తిపాడు

మిగతా 4 లో...







## హైకోర్టు జడ్జిని కలసిన జిల్లా కలెక్టర్

**పుట్టపర్తిరూరల్,జనవరి 27, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి కె.మన్మధరావును జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ అతిథి గృహం నందు బస చేసిన జడ్జిని కలెక్టర్ అరుణ్‌బాబు కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్జి శుక్రవారం రాత్రి ప్రశాంతి నిలయం చేరుకోగా, ఉదయం సాయికుల్వంత సభామందిరంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. జడ్జిని కలసి పుష్పగుచ్చం అందించిన వారిలో పుట్టపర్తి మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి రాకేష్, పోలీసు అధికారులు ఉన్నారు.

◄ రాష్ట్ర హైకోర్టు జడ్జికి పుష్పగుచ్చం అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

## పిసిసి అధ్యక్షులు షర్మిలా పర్యటనను విజయవంతం చేయండి

- ఎపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షానవాజ్



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిసిసి కార్యదర్శి షానవాజ్

**కదిరి, జనవరి 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల నేటి (ఆదివారం) కదిరి పర్యటనను విజయవంతం చేయాలని ఏపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.షానవాజ్ పిలుపునిచ్చారు.

శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల తిరుపతి సమావేశం ముగించుకుని సాయంత్రం 4 గంటలకు కదిరికి విచ్చేస్తారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జీ మాన్ సర్కిల్ వద్ద ఘన స్వాగతం పలకాలని ఆయన కోరారు. పిసిసి అధ్యక్షులతోపాటు సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మ ంత్రులు శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమమే.. వైసీపీ నినాదం

- చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తాం..
- మరోసారి ప్రజలంతా వైసీపీ వెంటే..
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జనవరి 27 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో 56నెలల పాలనలో జరిగిన అభివృద్ధి..సంక్షేమమే.. రానున్న ఎన్నికల్లో మా పార్టీ నినాదమని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అనంతపురం నగరంలో అందించిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో అందించేందుకై శనివారం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా నగరంలోని భవాని నగర్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వారికి వివరించారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో అనంతపురం నగరంలో వైసీపీ పాలనలో రూ.2,304 కోట్ల సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి వేయడం జరిగిందన్నారు. అదే విధంగా 1045 కోట్ల అభివృద్ధి పనులను నగరంలో చేపట్టామన్నారు. గత టిడిపి పాలనలో ఎంపి, ఎమ్మెల్యే, మేయర్

మిగతా 2 లో...

## బిజెపి అవకాశం ఇస్తే.. హిందూపురం ఎంపిగా పోటీ

-మీడియాతో శ్రీపరిపూర్ణానందస్వామి



చారుకీర్తి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా వున్నానని కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి ప్రకటించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం సరస్వతి విద్యా మందిరం పూర్వ విద్యార్థుల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానంతో ఇప్పటికే తాను మాట్లాడానని, పార్టీ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో హిందూ పేరుతో వున్న హిందూపురం అంటే తనకు ఎంతో మక్కువని, ఈ ప్రాంతం నుండి పోటీ చేయాలని తనను కోరుతున్నారని అందుకే ఇక్కడి నుండి పోటీ చేస్తానన్నారు. పురాతన కట్టడాలు, దేవాలయ భూముల పరిరక్షణ,

మిగతా 2 లో...

## రైతుసంక్షేమమే వైఎస్ఆర్‌సిపి లక్ష్యం

- చెప్పింది చేయడం జగన్ నైజం - ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలంటే వైసిపిని ఆదరిద్దాం - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పైలాన్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

దేశానికి వెన్నెముక రైతన్నలేనన్న సిద్ధాంతాన్ని నమ్మిన మహానేత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రైతు విజయసంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా చెర్లోపల్లి గ్రామంలో పైలాన్‌ను ఆవిష్కరించిన తదనానంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 103 గ్రామాల యందు 163 కిలో మీటర్ల పాదయాత్ర చేసిన సందర్భంగా జనం నీరాజనం పలికారన్నారు.

గతంలో నీరు లేక కరువు కాటకాలతో తల్లడిల్లే ఈ ప్రాంతాన్ని తన పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో చెరువులన్నింటినీ జలకళతో నింపి పంట పొలాలతో సస్యశ్యామలం చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన జననేత జగన్ అన్నారు. 193 చెరువులకు నీరందించేందుకు 864 కోట్ల నిధులను 3 టిఎంసిల నీటిని కేటాయించే విధంగా అన్ని ప్రభుత్వ అనుమతులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 103 గ్రామాల వెంబడి 163 కిలో మీటర్లు రైతు విజయ సంకల్పయాత్ర చేసిన సందర్భంలో జనం జనహారతులతో ప్రజలు తనను ఆదరించిన తీరు చూస్తే పార్టీపై ఉండే ఆదరణ ఏమిటో అర్థమౌతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ యుద్ధ సైనికుల్లా పని చేసి పార్టీ విజయానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గంలో మూడు జాతీయ రహదారులు, శాశ్విత నీటి వనరులతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు తాము అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. వీటి అభివృద్ధితో ఈ ప్రాంతంలో పారిశ్రమల స్థాపనకు ముందుకు రానున్నారని, ఉపాధి మెరుగు పడే అవకాశాలు ఉన్నాయని, రైతులు పంటల సాగుతో వారి జీవన స్థితిగతులు మెరుగుపడనున్నట్లు ఆయన తెలియజేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన వైఎస్ఆర్‌సిపినే తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అందరూ కలసి కట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎంపి అభ్యర్థి శాంతమ్మ, ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, పార్టీ నాయకులు ఆవుటాల రమణారెడ్డి, నరసారెడ్డి, హనుమంత రెడ్డి, గంగాధర్, నారాయణ రెడ్డి, మాధవ రెడ్డి, బీడుపల్లి రంగారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి, ఎంపిపి శ్రీధర్ రెడ్డి, రెడ్డప ్పరెడ్డి, నారేపల్లి జగోన్మహన్ రెడ్డిలతో పాటు పలువురు నేతలు, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ కలయిక

శెట్టూరు, జనవరి 27 ప్రభాతవార్త


ఆత్మీయ కలయికలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

మండల వ్యాప్తంగా ఐదుకళ్లు యాటకల్లు వచ్చే హల్లి చిన్నంపల్లి కైరేవు చెర్లోపల్లి, లక్ష్మణ్‌పల్లి మాకొడికి గ్రామాలలో ఎంపి తలారి రంగయ్య, కార్యకర్తల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసి ప్రతి ఒక్క కార్యకర్తలను పేరుపేరునా పరిచయం చేసుకుని, అక్కడ వారివారి పల్లెల్లో ఉన్న సమస్యలు విని వాటిని సమస్యలను తొందర్లోనేపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తమకు ఓటు వేసి గెలిపంచవలసిందిగా కోరుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వై.శివన్న యాదవ్, జడ్పిటిసి కె.మంజునాథ్, ఎంపిపి సోమనాథ్‌రెడ్డి, లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి ముత్యాలు సర్పంచులు విరుపాక్షి గౌడ్, రామాంజినేయులు, గొర్ల గంగాధర్, ప్రకాష్ వన్నూరుస్వామి, సత్యనారాయణరెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఇమామ్‌వలి, గజ్జి వన్నూరుస్వామి, విరుపాక్షి పెదరాయుడు, ఎర్రపూరుపల్లి వెంకటరమణ, రామలింగారెడ్డి, ఆంజినేయులు, మరిస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి బాల పురస్కార అవార్డు అందుకున్న రాగే సూర్యప్రసాద్‌ను అభినందించిన ఎంపి తలారి రంగయ్య

శెట్టూరు, జనవరి 27 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ప్రకటించే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును అందుకున్న అతి చిన్న వయస్సులో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన అనంతపురం నగరానికి చెందిన రాగే సూర్య ప్రసాద్‌ను అనంతపురం శాలువాతో పూలమాలలతో ఎంపి తలారి రంగయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన రాగే సూర్య ప్రసాద్ ఈ అవార్డును అందుకోవడం చాలా గర్వంగా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ మాజీ ఛైర్పర్సన్ చామలూరు రాగే హరిత, వైఎస్‌ఆర్ సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచామలూరు రాజగోపాల్, ఎమ్మెస్ హనుమంతరాయుడు, బోయ తిప్పేస్వామి, మహాలింగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు నాయకులు, కార్యకర్తలుతో ఎంపి రంగయ్య సమావేశం

శెట్టూరు, జనవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని కనుకూరు గ్రామంలో నేడు (ఆదివారం) మధ్యాహ్నం 2:30 గంటలకు కళ్యాదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్య వైకాపా మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, వైస్‌ఎంపిపిలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరు కావాలని కోరుతున్నారు.

## వివిధ సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమాలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త


వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి సన్మానిస్తున్న దృశ్యం

రాదా స్మారక సంగీత స్వరాభిషేకం సేవ సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి వ్యహరించారు. తోలుత రాధా స్వామి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులు మాజీ శాసన సభ్యులు ఉన్నాం, హనుమంతరాయ చౌదరి, నిర్వాహకులు కరణం మల్లికార్జున బాబు, డిఎన్.మూర్తి, హార్మోనిస్ట్ నరసింహులు, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, లింగ ప్రసాద్, సీనియర్ చల్లా రాజశేఖర్‌చౌదరి, ఎస్‌ఆర్‌ఎంటి జియా, టి చంద్ర, మాల, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, రాధాస్వామి భార్య ప్రపుల్ల, భారతి, అరుణ్, రోజ్లీ, మురళీ, బాబాలు పాల్గొని సంగీతానికి ఆయన సేవలు స్మరించారు. అనంతరం సంగీత స్వరాభిషేకంను టీచర్స్ బోరంపల్లి ర ఆమాంజినేయులు, బాలమురళీ, జ్యోతి శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు అద్బుతంగా పాటలు పాడి ప్రశంసలు అందుకున్నారు. వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నచల్లా కిషోర్‌చౌదరికి, కరణం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిన గురుకుల పాఠశాల విద్యార్థినులు

బ్రహ్మసముద్రం జనవరి 27 ప్రభాతవార్త,


విద్యార్థులతో పాఠశాల సిబ్బంది దృశ్యం

మండలంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ గురుకులంలో విద్యార్థినులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో రిపబ్లిక్ డే,మార్చి ఫస్ట్ విజయవాడ ఇందిరాగాంధి స్టేడియంలో నిర్వహించిన క్రీడల్లో ప్రథమస్థానంలో నిలిచి గౌరవముఖ్యమంత్రి జగన్,రాష్ట్ర గౌవర్నర్ అబ్దుల్ నజీర్‌గారి చేతులమీదుగా బహుమతులు అందుకొని ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవతమ్మ టీచర్‌లు విద్యార్థినులను అభినందించి బ్రహ్మసముద్రం పాఠశాలను రాష్ట్రస్థాయిలో నిలిచిన విద్యార్థులకు ధన్యావాదాలు తెలిపి బహుమతులు గెలుచుకొన్న విద్యార్థినులతు జ్ఞాపికను ఫొటోతీసి విద్యార్థులకు అందించి ప్రశంశించారు.

## చిరుత సంచారంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు గ్రామ శివారులలో రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి వాహనంపై వెళ్తున్న వారి కంటపడింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రాత్రిపూట పొలాల్లోకి రైతులు వెళ్లాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. రాత్రి పూట మూగ జీవాలపై చిరుతదాడి చేసి చంపి తింటుందన్నారు. అధికారులు స్పందించి చిరుత నుంచి రక్షణ కల్పించాలన్నారు.

## మహిళపై దాడిచేసిన నటరాజ్‌ను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపిన యస్ఐ పరశురాముడు

బ్రహ్మసముద్రం జనవరి 27 ప్రభాతవార్త,


అరెస్ట్ చూపుతున్న యస్ఐ

మండలంలోని పాలవెంకటాపురంకు చెందిన నటరాజ్ శుక్రవారం బ్రహ్మసముద్రం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన లక్ష్మీపై విచక్షణారహితంగా దాడికి పాల్పడినట్టు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వాటిని దృష్టిలోవుంచుకొని ఘటనాస్థలంను పరిశీలించి,ప్రజలను విచారించిన అనంతరం యస్ఐ పరశురాముడు,సిబ్బంది నటరాజ్‌ను అరెస్ట్‌చేసి అతనిపై క్రైంనెం 15-24 అండర్ సెక్షన్ 341,354,354, (ఎ)(బి), 386 సెక్షన్‌లకింద కేసు నమోదుచేసి దాడికి పాల్పడిన నిదితునిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు.దాడిలో గాయపడిన లక్ష్మీ కళ్యానదుర్గం ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతోందని తెలిపారు.దాడికి పాల్పడిన నటరాజ్‌ను రిమాండ్‌కు పంపినట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు.

## నిష్పక్షపాతంగా కుల గణన సర్వే చేయండి....

డి.హీరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:


కుల గణన సర్వేను పరిశీలిస్తున్న బీసీసెల్ అధ్యక్షుడు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని మండల వైకాపా బీసీసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం డి.హీరేహాళ్ మండలం పులకుర్తి గ్రామంలో కులగణన నిర్వహిస్తున్న సిబ్బందికి కులగణన సర్వేపై ఆయన పలు సూచనలు చేశారు. వందేళ్ల తర్వాత కులగణన సర్వేను రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని సిఎం ఆశయాన్ని కులగణన సర్వే సిబ్బంది ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా సర్వే చేయాలని ఆయన తెలిపారు. ఈ కులగణన సర్వేతో ఆయా సామాజిక వర్గాల మధ్య అసమానతలతో పాటు ఏ సామాజిక వర్గానికి చెందిన వారు అధిక సంఖ్యలో ఉన్నారన్న విషయాలతో పాటు అవసరమైన సమాచారం తెలుసుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్వే ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా జీవన విధానం తెలుస్తుందన్నారు. సర్వేకు వెళ్లిన సిబ్బంది ప్రజలతో మమేకమై సత్ప్రవర్తనతో మెలుగుతూ వివరాలు ఆయా సామాజిక వర్గాల కుటుంబాలకు చెందిన మొత్తం సమాచారం సేకరించాలని ఆయన సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కుల గణన నిర్వహించే సిబ్బంది ముందుగా కుల గణన సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించి సర్వేపై అపోహలు తొలగించాలని సూచించారు. గ్రామంలోని 10క్లస్టర్స్ ఉన్నాయని, కుటుంబ సభ్యులను మ్యాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని ఇదే క్రమంలో ప్రజలు సర్వే సిబ్బందికి సహకరిస్తే సకాలంలో సర్వే పూర్తి అవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలలో గ్రామ సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, గ్రామ వాలంటీర్లు పంపాపతి, మహేష్, అంబన్న తదితరులు పాల్గొన్నారు.

## అధినేత సభకు తరలిన తమ్ముళ్లు....

డి.హీరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:


ఎంపిటిసి గంగాధర ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వెళ్తున్న తెదేపా శ్రేణులు...

ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అధినేత జాతీయ తెలుగుదేశం అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. శనివారం డి.హీరేహాళ్ మండలం నుండి తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల బూత్ కమిటి కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, మురడి ఎంపిటిసి గంగాధరల ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు, నాయకులు, మద్దతుదారులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలారు. తెదేపా నాయకులు వారి వారి సామర్థ్యం మేరకు మండల పరిధిలో జన సమీకరణ చేసి అధినేత బహిరంగ సభకు తీసుకెళ్లడంలో సఫలీకృతమయ్యారు. ఈ సభకు జన సమీకరణలో మండల పరిధిలోని పలువురు తెదేపా నాయకులు అనంత పార్లమెంట్ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, రాయదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ కాలవ శ్రీనివాసులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించినట్లు నాయకులు తెలిపారు.

## కార్మికులకు ఇచ్చిన హామీల జీఓలను తక్షణం విడుదల చేయాలి... సిఐటియు..

రాయదుర్గం, జనవరి 27 ప్రభాతవార్త:


నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు...

మున్సిపల్ కార్మికులు చేపట్టిన 16రోజులు సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను జీఓలను తక్షనమే విడుదల చేయాలంటూ డిమాండ్ చేస్తూ శనివారం కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు అరగంట ధర్నా కార్యక్రమం కార్మికులు నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానంగా కార్మికులకు 21వెయ్యి జీతం, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు స్కెల్డు సెమి స్కీల్డు, సమ్మె కాలపు వేతనం, కార్మికులందరికి సంక్షేమ పథకాలు, కార్మికుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయుట, పట్టణాల ప్రజలకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచుట, ఇతర అనేక హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన హామీల పై జీఓలు విడుదల చేయకపోవడంతో కార్మికుల్లో గందరగోళం, భయాందోళన నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇచ్చిన హామీలకు సంబందించిన జీఓలను విడుదల చేయాలని లేని పక్షంలో ఈ జీఓలో అమలు కొరకై మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఉద్యమ బాట పట్టేందుకు సంసిద్దంగా ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తిప్పేస్వామి, పూలకుంట వెంకటేశులు, చంద్ర, మల్లేష్, సిద్ద, ఆదిలక్ష్మి, పారుశుద్ద్య కార్మికులు, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా టాస్క్‌పోర్స్ టీం ఆకస్మిక తనిఖీ....

బొమ్మనహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:


తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా టాస్క్‌పోర్స్ టిం సభ్యులు...

మండల పరిధిలోని గోనేహాళ్ గ్రామంలో జిల్లా టాస్క్‌పోర్స్ టిం శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు ప్రత్యక్షంగా పరిశీలించి పర్యవేక్షణ చేశారు. బాల్య వివాహాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధిని నిరోధిక టికాలు క్రమపద్దతిలో గర్భవతులకు, పిల్లలకు వేయించాలని, వాటిని ఆన్లైన్‌లో పొందు పర్చాలని, ప్రజల ఆరోగ్య ఆయుష్ పెంచడంలో భాగంగా బిపి, షుగర్, పరిశీలిస్తూ, పొగాకు ఉత్పత్తులు తినరాదని, మత్తు పానియాలు త్రాగరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్‌రాజ, డాక్టర్ గీతబార్గవి, జిల్లా టాస్క్‌పోర్స్ టిం మారుతిప్రసాద్, హేమలత, జరీనా, ఎంపిహెచ్‌ఈఓ శివప్రసాద్, సూపర్వైజర్లు రమేష్, ఉమాదేవి, భారతి, ఎంఎల్‌ఎచ్ పి. బాలాజీ, గౌతమి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, రత్నమ్మ, యెర్రమ్మ, ఈశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి....

రాయదుర్గం, జనవరి 27 ప్రభాతవార్త:

పురపాలక సంఘం పరిధిలోని 2,6,8,9,12,15 సచివాలయాలకు సంబంధించి వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 4,10,14,12,21,27 వార్డుల్లో యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 29వ తేదీన సంబంధిత ధ్రువపత్రాలతో ఉదయం 11గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు హాజరు కావాల్సిందిగా ఆయన సూచించారు. అంతేకాకుండా ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్, సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

## ఈద్గా స్థలం కేటాయింపుకు కృషి -వైసిపి నేతల హామీ

హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త


అభ్యర్థులతో పాటు బాబురెడ్డి, వేణురెడ్డి

ఆటోనగర్ ప్రాంతంలో ఈద్గాకు స్థలం, ఉల్మా పట్టాలు, హిందూపురంలో ఉర్దూ కళాశాల ఏర్పాటు మొదలగు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి నెరవేరేలా చర్యలు తీసుకుంటామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, నాయకులు చల్లాపల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి హామి ఇచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆటోనగర్‌లో మైనార్టీ నాయకులు కట్ల బాష నివాసంలో మర్యాదపూర్వకంగా వారు కలిసి మాట్లాడారు. ఆ పార్టీ ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి -జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి

హిందూపురం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త


ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలల్లో భాగంగా శనివారం రవాణాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణ నష్టం జరుగుతుందని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు అతివేగంగా వెళ్లకూడదని ద్విచక్రవాహనంలో ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించకూడదన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తూ వాహనాలు పడిపితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పకడ్బందీగా సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయనకోరారు. ఈకార్య క్రమంలో జిల్లారవాణాశాఖఅధికారి కరుణసాగర్‌రెడ్డి, రవాణాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తూముకుంట చెక్‌పోస్టును ఎస్‌పి తనిఖీ చేశారు. కర్ణాటక రాష్ట్రం సరిహద్దు ప్రాంతాల్లో పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. కర్ణాటక నుండి వచ్చే అక్రమ మద్యంకు అడ్డుకట్ట వేసే విధంగా నిత్యం తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## అందరికి పథకాలు అందించడమే జగన్ లక్ష్యం

హిందూపురం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త


పథకాలను వివరిస్తున్న దీపిక

కుల, మత, ప్రాంత, రాజకీయ బేధాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. శనివారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 16వవార్డులో దీపిక గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమస్యలు అడిగితెలుసుకుని వాటినిపరష్కరించాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాజియా, శివ, ఆసిఫ్,మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషన్ డే సందర్భంగా రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ....

కణేకల్లు, జనవరి 27 ప్రభాతవార్త:


రోగులకు బ్రెడ్లు, పండ్లు అందిస్తున్న దృశ్యం...

ఎలక్ట్రిషన్ డే సందర్బంగా కణేకల్లు ఎలక్ట్రిషన్లు స్థానిక ఉరవకొండ రోడ్డు నుండి ప్రధాన వీధుల గుండా దిగువగేరి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అధ్యక్షులు ఖలందర్ మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ డే సందర్భంగా అందరూ కలిసి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రిషన్ అంటేనే నిజాయితీగా ఉంటూ సమాజంలో ఒకగౌరవ మర్యాదలు కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రిషన్లకు సమస్య వచ్చినప్పుడు సంఘం దృష్టికి తెచ్చినచో దానిని పరిష్కారం దిశగా ముందుకు పోతామన్నారు. గొడవలకు, కొట్లాటలకు పోకుండా ఎలక్ట్రిషన్లు అందరూ సమాజసేవ కొరకు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులు ఖలందర్, గౌరవ అధ్యక్షులు తిమ్మప్ప, గౌరవ సలహాదారుడు నాగిరెడ్డిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు రామాంజినేయులు, సెక్రెటరి నాగరాజు, కోశాధికారి కొలిమి హసేన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అవకాశం ఇస్తే.. హిందూపురం ఎంపిగా పోటీ


చలపతి నేతృత్వంలో స్వామీజీకి స్వాగతం

**మొదటిపేజీ తరువాయి...** హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెడతానన్నారు. టిడిపి, బిజెపి పొత్తు ఇంకా ఖరారు కాలేదు కదా అని అనగా ఆ విషయం పార్టీ చూసుకుంటుందన్నారు. ఇక్కడి నుండి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పోటీ చేయనుందని వార్తలు వస్తున్న విషయాన్ని ప్రస్తావించగా ఆమెతో కూడా తాను పోటీ చేసే విషయం మాట్లాడానన్నారు.

**స్వామీజీకి పూర్ణకుంభస్వాగతం :** శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కెవి చలపతి నివాసానికి ఈ రోజు ఉదయం విచ్చేసిన స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతము లభించింది. అల్పాహారవిందు అనంతరం వివిధ కుల సంఘాల ప్రతినిధులు స్వామీజీతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జగదీష్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు శంకరప్ప, ఆదిత్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**విహెచ్‌పి నేత ఇంటిలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు :** విశ్వహిందూపరిషత్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్ఎ చారుకీర్తి నివాసంలో మధ్యాహ్నం భోజనం అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, మేడికుర్తి హరి, తదితరులతో పాటు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్రీపరిపూర్ణానందస్వామితో చర్చలు జరిపారు. తదుపరి భక్తులకు ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. దండు రోడ్డు ప్రాంతంలో 33 అడుగుల శ్రీహనుమాన్ ఏకశిలా విగ్రహం ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నందున స్వామి హాజరు కావాలని కమిటి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి.. సంక్షేమమే.. వైసీపీ నినాదం

**మొదటిపేజీ తరువాయి...** వర్గాలుగా విడిపోయి నగరాభివృద్దిని పూర్తిగా విస్మరించారన్నారు. గతంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ప్రతిపక్ష నేత హోదాలో తాము డివిజన్లలో పర్యటించినప్పుడు అనేక ప్రజా సమస్యలను నాడు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి వస్తేనే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన మాట మేరకు నాలుగున్నర ఏళ్ల పాలనలో నగరంలో రోడ్లు, డ్రైనేజీలతోపాటు మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వైసీపీలో జరిగిన అభివృద్ది నేడు ఏ కాలనీలో వెళ్లిన కనిపిస్తోందని, ప్రజలు కూడా తమ పట్ల కృతజ్ఞత భావాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో మరోమారు వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. అయితే దీనిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు తాము అధికారంలోకి రామన్న భయంతో అన్ని పార్టీలు ఏకమవుతున్నాయన్నారు. వీరితోపాటు రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిలా కూడా ప్రభుత్వంపై అభివృద్ది జరగలేదని విమర్శలు చేస్తుండటం సరికాదన్నారు. ప్రజలకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ది తెలుసునని ఎవరెన్ని ఆరోపనలు చేసినా ప్రజలు వాటిని విస్వసించే పరిస్థితి లేదని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యేకు అడుగడుగునా ప్రజలు ఆప్యాతతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉరవకొండ పర్యటనలోని మరిన్ని చిత్రాలు



03ATP27_03ATP27.qxd 27-01-2024 PM 11:07 Page 1



## మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కి అర్జీ ఇస్తున్న నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వైమేఘుస్వరూప్‌ని శనివారం ఏపిటిఎఫ్ అనంతపురం నగర పాలక శాఖ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009కు ముందు నగరపాలక సంస్థ ఉపాధ్యాయులకు సంబంధించిన పిఎఫ్ బకాయిలు, దాదాపు ఇరవై ఐదు లక్షలు సంస్థ జనరల్ ఫంపడ్ అకౌంట్‌లో ఉన్నదని, లెడ్జర్‌ప్రకారం ఎవరికి ఎంతో మొత్తం ఉందో, ఆ ప్రకారం ఆయా ఉ పాధ్యాయుల ఖాతాలకు జమ చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా గౌరవ అ ధ్యక్షుడు రామానాయక్, నగర శాఖ అధ్యక్షుడు అశోక్ నాయక్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్‌ఖాన్, నాయకులు రఘునాథ్, రామాంజులు, లోకయ్య, తిరుపాల్‌నాయక్, నాగేంద్ర, జయరాంనాయక్, బాలాజీ నాయక్, కాంతిరాజ్, విజయలక్ష్మి, పూర్ణమ్మ, కరుణ జ్యోతి, కృష్ణవేణి, సునీత, సరస్వతి, హేమలత మొదలగువారు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఆర్జెడికి వినతిపత్రం అందించిన నాయకులు



ఆర్జెడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

పాఠశాలీ విద్యాశాఖ వైఎస్ఆర్ కడప ఆర్జెడి యం.వెంకట కృష్ణారెడ్డిని వారి కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ట అధికార ప్రతినిధి కె.ఓబుళపతి రాష్ట్ర అసో షియేషన్ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా ప్రసాద్‌రెడ్డి, హేమ సుందర్‌రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పిజిటి, టిజిటి ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించారు. ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు సర్వీస్ మ్యాటర్ అన్ని సకాలంలో పూర్తి చేసే విధంగా కడప రీజనల్ పరిధిలోని 8 జిల్లాల డిఈఓలకు సూచనలు సలహాలు ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. అందుకు ఆర్జెడి సానుకూలంగా స్పందించారు అని వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు తెలిపారు.

## సదస్సును జయప్రదం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

**రాప్తాడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

ఈ నెల 29న జరగబోయే సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేసిన రాపా_డు నియోజకవర్గ కార్యదర్శి ఎ.ధనుంజయ ఏఐఎస్ఎఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి బి.వంశీ మాజీ ఏ వైఫ్ నాయకులు జి.దుర్గా ప్రసాద్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ.. భారతావని ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో అతి ప్రధాన సమస్యలు పేదరికం, నిరుద్యోగం. నిరుద్యోగ నిర్మూలన ఎన్నికల్లో రాజకీయ నినాదంగానే మిగిలి పోయిందని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 12.8 క ఓట్ల ఉద్యోగాలు భర్తీ కై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధా నాలను య ఉవతకు వివరించి యువతను చైతన్యవంతం చేసి, కేంద్రంలో రాష్ట్రంలో ఖాళగా ఉన్న పోస్టులను భర్తీ చ ఏయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దమై హక్కులను కాపాడుకోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సు ఉండబోతోందని ఈ సదస్సుకు యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి మురళీ చంద్రశేఖర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనాధకు అంతిమ సంస్కారాలు




అంతిమ సంస్కారాలకు తరలిస్తున్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

అనారోగ్య కారణాలతో మృతి చెందిన అనాధ శవాన్ని సాయి ట్రస్ట్ ద్వారా అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవతా వ్నాన్ని చాటుకున్నారు. శుక్రవారం రాత్రి మృతి చెందిన అనాధకు అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో అన్ని తామై సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించామని సాయి సంస్థ అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు. బళ్లారి రోడ్డు సర్వీస్ రోడ్డులో ఒక వ్యక్తి మృతి చెందగా స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో సాయిట్రస్ట్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా అక్కడి నుండి ప్రభుత్వాసుపత్రిలోని మార్చురికి మృతదేహాన్ని తరలించి మూడు రోజుల పాటు అతని ఆచూకికై పోలీసులు, సాయిట్రస్ట్ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొనుటకు ప్రయత్నించగా ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో తుదకు పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాన్ని అంతిమ సంస్కారల కొరకు సాయిట్రస్ట్‌కు అప్పచెప్పగా అన్ని తామై హిందూ సాంప్రదాయం ప్రకారం గుత్తి రోడ్డులోని హరిశ్చంద్రఘాట్‌లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## పిసిసి అధ్యక్షురాలు పర్యటనను జయప్రదం చేయండి

- మండల కన్వీనర్ ఎంఆర్ అంజినప్ప

**నల్లచెరువు, జనవరి 27, ప్రభాతవార్త:**

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటను జయప్రదం చేసి ఘనంగా స్వాగతం పలుకుదామంటూ మండల కేంద్రానికి చెందిన మండల కన్వీనర్ ఎంఆర్ అంజినప్ప శనివారం పత్రికా ప్రకట విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలపడుతోందని, కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిళరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ భాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయన్నారు. అందులోభాగంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కోరారు. అలాగే నేడు 28వ తేదిన రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిళరెడ్డి మన అనంతపురం జిల్లా పర్యటన చేస్తున్న సందర్భంగా పెద్దలు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి శైలజనాథ్ తదితర మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా కావున నల్లచెరువు మండలంలోని కాంగ్రెస పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని తెలిపారు.

## సరికొత్త టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలి

- జెఎన్‌టియు విసి శ్రీనివాస్‌రావు




సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి శ్రీనివాస్‌రావు

**అనంతపురం సిటీ, జనవరి 27 ప్రభాతవార్త**

సరికొత్త టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలని జెఎన్‌టియుఏ విసి శ్రీనివాసరావు సూచించారు. జెఎన్‌టియుఎ అనుబంధ ఓటిఆర్ఐలో శనివారం బి ఫార్మసీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బి ఫార్మసీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని వాటినిసద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలపై పరిశోధనలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఓటిపిఆర్ఐ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. సీనియర్, జూనియర్ తారతమ్యంపోగొట్టేందుకు ఫ్రెషర్స్‌డే దోహద పడుతుందన్నారు. సీనియర్ జూనియర్ విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ గోపినాథ్, శంకర్‌రెడ్డితోపాటు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొనానరు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పని చేసే అధికారులకు వైసీపీ ప్రభుత్వంలోనే గుర్తింపు

- మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి



ఆదినారాయణను సత్కరిస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

**అనంతపురంసిటీ, జనవరి 27 ప్రభాతవార్త**

నిరంతరం ప్రజలకు మేలు చేసే అధికారులకు వైసీపీ ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుందని మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని నవోదయ కాలనీసచివాలయంలో పని చేస్తున్న వెల్ఫేర్ సెక్రెటరీ ఆదినారాయణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు, మాజీ కార్పోరేటర్ పోతులయ్య ఆధ్వర్యంలో వెల్ఫేర్ సెక్రెటరీ ఆదినారాయణను శనివారం పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినందించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు ఆదినారాయణ అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఇలాంటిసత్కారాలను మరిన్ని అందుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు చిరంజీవి, దాసరి గోవిందు, రాయుడుతోపాటు సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొనానరు.

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

- ఏపిటిఎఫ్ నేతల పిలుపు



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యా భవన్‌లో 27-1-24న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల మనుగడ, బలోపేతం అనే అంశంపై 28-1-24న 10 గంటలకు అనంతపురం స్థానిక ఆర్ట్స్ కాలేజ్‌లో విద్యా సదస్సు నిర్వహించబడును ప్రస్తుతం విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకోవడం వల్లప్రభుత్వ పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవడం వాటిని బలోపేతం చేసుకోవడం ఉపాధ్యాయుల మీద ఉన్న ప్రథమ కర్తవ్యం ప్రభుత్వ పాఠశాలలు లేకపోతే బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందని ద్రాక్ష పళ్లలా తయారవుతుంది. కావున ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం, వాటి బలోపేతం కోసం విద్యా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, అసోషియేట్ కార్యదర్శి బి.హనుమప్ప, సబ్ కమిటీ సభ్యులు డేనియల్, నాగరాజు, గాయత్రి, బొమ్మయ్య, భాస్కర్, సతీష్, సుభద్ర, రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి చెన్నకేశవులు, సుజాత, సంగప్ప, బాలరామ్మోహన్, సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

**అనంతపురం సిటీ, జనవరి 27 ప్రభాతవార్త**



తరిమెల నాగిరెడ్డికి నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘల నేతలు

భారత విప్లవ ఉద్యోమంలో తరిమెలనాగిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని సీపీఐఎంఎల్ కేంద్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ కొనియాడారు. నగరంలో ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణలో భాగంగా తొలగించిన తరిమెల నాగిరెడ్డి విగ్రహ్యాన్ని మరోచోట పున:ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరిమెల నాగిరెడ్డి విగ్రహానికి సీపీఐఎంఎల్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా సమస్యలపై రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తరిమెలనాగిరెడ్డి చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు సింహాద్రి ఝాన్సీ, ఏఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కిషోర్‌బాబు, తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు నాయకులు డాక్టర్ వై.సుధీర్‌రెడ్డితోపాటు సిపిఐ ఎంఎల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం





నారా చంద్రబాబునాయుడుకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**రాప్తాడు, జనవరి 27 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో శనివారం రా..కదలిరా.. బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గౌరవ పూర్వకంగా కలసి మాజీ మంత్రి పరిటాల సునీత, అనంతరం జిల్లా తేదేపా, జనసేన నేతలతో కలసి రా..కదలిరా.. బహిరంగ సభలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎ.కళ్యాణి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

ఆదిమూర్తి నగరంలో ఉన్న బిసి, ఎ స్సీ, సాంఘీక సంక్షేమ కళాశాల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినులకు పదవ తరగతి, ఇంటర్మిడియట్ తరువాత ఏ ఏ కోర్సులు చదివితే భవిష్యత్తులో ఏ స్థాయిలో స్థిరపడవచ్చో,డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎ.కళ్యాణి ఆధ్వర్యంలో జిల్లా వెనుక బడిన తరగతులు సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ మధు సూధన్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిణి, వసతి గృహ సంక్షేమాధికారులు మాధవి, వసంతకుమారి, అనిత, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్ కోర్సులు, అవకాశాలు గురించిచెప్పి విద్యార్థులు అందరిలో ఉత్సాహాన్ని నింపి వారిలో నమ్మకాన్ని పెంచి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థినులందరు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఐ నూతన గ్రామ కమిటీ ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి నారాయణస్వామి

**శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామంలో శనివారం నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తూ, సీపీఐ పార్టీ బలోపేతానికి మండల వ్యాప్తంగా గ్రామాల్లో పార్టీ శాఖలను తీర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కొరివిపల్లి గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా కుళ్లాయప్ప, సహాయ కార్యదర్శిగా పెద్దక్క, నారాయణస్వామి, కమిటీ సభ్యులుగా ఓబుళపతి, నారాయణమ్మ, తిరుపాలమ్మ, వెంకటనారాయణ, నాగభూషణం తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఓబుళపతి, నేసే మధు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న వాల్మీకి పవన్



స్వామివారికి దర్శించుకున్న వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి

**నల్లచెరువు, జనవరి 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రముఖ ప్రసిద్దిగాంచి శ్రీపాలపాటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఆలయ ఈఓ రామాంజినేయులు, ఆలయ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి టిడిపి నాయకులు వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మొదటగా స్వామివారికి ఆలయ అర్చకులు ఉదయం మంగళ స్నానాలు, పాలాభిషేకం, తమలపాకులతో అర్చనలు, గంధం, కుంకుమ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తమ కోర్కెలు తీర్చుకునేందుకు ఉదయం అనంతరం క్యూలైన్‌లు వేచి ఉండి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించి కదిరి టిడిపి నాయకులు వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక దర్శనం కల్పించి అభిషేకాలు నిర్వహించి వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు దుశ్శాలువతో సన్మానించారు. అన్నదాన కార్యక్రమానికి రాజపోషకులు కదిరికి చెందిన మాలే శ్రీకాంత్‌రెడ్డి, జయరాణి గార్ల కుమారుడు పురస్వరరెడ్డి, జాహ్నవిరెడ్డి, కుటుంబ సభ్యులు ఈరోజు స్వామివారి అన్నదాన కార్యక్రమాలకు వీరి పేరిట సహకరించారు.

## ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అనంతపురం నగరంలో చైతన్య జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం సంబంధించి ప్రాక్టికల్స్ చివరి పరీక్షలు ఫిబ్రవరి 5వ తేది ను ంచి ఇంటర్మిడియెట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్నాయి దీన్ని అవకాశంగా తీసుకున్న పలు కళాశాలలు వసూళ్లకు పాల్పడుతున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు భీమేష్, నగర ఉపాధ్యక్షుడు సోము,నగర నాయకులు లచ్చి, చిన్న, సుబ్బరాయుడు, భార్గవ్‌రాముడు, గురుస్వామి, సాదిక్ పాల్గొన్నారు.

## బహిరంగ సభకు దేగల ఆధ్వర్యంలో..



బహిరంగ సభకు వెళ్తున్న టిడిపి నేతలు

**శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త**

ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభకు శింగనమల మండలం నుంచి అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్‌చంద్రమోహన్, ఎస్సీ సెల్ నాగరాజు, దేగల శ్రీనివాసులు, నిట్టూరు శివాజీ, కోయగూర పెద్దన్న, చెంద్రాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## దండు ఆధ్వర్యంలో సభకు టిడిపి శ్రేణులు



ఊరేగింపుగా వెళ్తున్న టిడిపి శ్రేణులు

**శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త**

ఉరవకొండలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రా కదలిరా సభకు శింగనమల మండలం నుంచి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆ పార్టీ శ్రేణులు, భారీ వాహన శ్రేణితో బయల్దేరి వెళ్లారు. ముందుగా మసీదు స్వామి దర్గాలో పూజలు అనంతరం ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కాన్వాయ్‌తో ఉరవకొండ బహిరంగ సభకు వెళ్లారు.

## నియోజకవర్గ స్థాయి క్రికెట్ విజేత గార్లదిన్నె



విజేతలతో ఎంపిడిఓ నిర్మలాకుమారి

**శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త**

ఈ నెల 24 నుంచి జరుగుతున్న ఆడుదాం ఆం ధ్ర క్రీడా పోటీల్లో భాగంగా శనివారం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో బుక్కరాయ సముద్రం జట్టుపై గార్లదిన్నె జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన గార్లదిన్నె జట్టు 10 ఓవర్లలో 88 పరుగులు చేయడంతో లక్ష్యాన్ని ఛేదించడానికి రంగంలోకి దిగిన బుక్కరాయ సముద్రం జట్టు నిర్ణీత 10 ఓ వర్లలో 63 పరుగులు మాత్రమే చేయగలిగింది. 25 పరుగుల తేడాతో గార్లదిన్నె జట్టు విజేతగా నిలిచింది. విన్నర్ జట్టుకు 35వేలు, రన్నర్స్‌కు 25వేలు, మూడవ స్థానంలో ఉన్న యల్లనూరు జట్టుకు 10వేలు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నిర్మలాకుమారి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తె లిపారు.

## శ్రీ పరమపిత వెంకటరమణాచార్యటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్రదానం



వృద్దులకు వస్త్రదానం చేస్తున్న ఎంపీపీ సునీత,ట్రస్ట్ సభ్యులు

**బుక్కరాయసముద్రం జనవరి 27 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సంజీపురం గ్రామ శివార్లలో ఉన్న శ్రీ పరమపిత వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ 12వ వార్షికోత్సవం సందర్బంగ శనివారం వృద్దులకు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగ ఎంపీపీ దాసరి సునీత,ట్రస్ట్ అధ్యక్షులు యోగి ముక్తేశ్వరిమాతా ఆధ్వర్యంలో వృద్దులకు వస్త్రాలు పంపిణీచేశారు. ఈ సందర్బంగ ఎంపీపీ సునీత మాట్లడుతూ వెంకటరమణ చార్యటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ట్రస్ట్ వైస్‌చైర్మన్ అశోక్‌కుమార్, కోశాదికారి రామాంజినేయులు, మల్లికార్జున, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి నిలయాలు సరస్వతి విద్యా మందిరాలు

## - పూర్వ విద్యార్థుల సదస్సులో శ్రీపరిపూర్ణానందస్వామి



ప్రసంగిస్తున్న శ్రీపరిపూర్ణానందస్వామి





హాజరైన పూర్వ విద్యార్థులు, ప్రముఖులు

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త**

భారతదేశం సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి అందిస్తూ ఆధునిక విద్యాబోధన కూడా చేస్తున్న శ్రీసరస్వతి విద్యా మందిరాలను కాపాడుకొని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై వుందని కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో శనివారం జరిగిన పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వామి విచ్చేశారు. స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి పూర్వ విద్యార్థు లు, పెద్దసంఖ్యలో పట్టణ ప్రముఖులు తరలివచ్చారు. దాదాపు గంటసేపు స్వామి ఇచ్చిన సందేశం వీక్షకులను కట్టిపడేంది. శ్రీఛత్రపతి శివాజీ సేవాట్రస్ట్ అధ్యక్షులు చలపతి ఈ కార యక్రమానికి హాజరు కావాలని ఒత్తిడి చేసినందుకు వచ్చానని తెలిపారు. ప్రధానంగా వకారాలు ఐదు రకాలని వాటిని పాటించిన వారు సమాజంలో ఆమోదయోగ్యులు, ఆదర్శనీయులు అవుతారని చక్కగా వివరించారు. పలు ఉదాహరణలను హాస్యంతో జోడించి స్వామి చేసిన ప్రసంగానికి కరతాళ ధ్వనులతో మారుమ్రోగాయి. ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి, పూర్వ ఆచార్యులు తన పుట్టినరోజు లేదా పెళ్లిరోజున తన చేతనైనంత ఆర్థిక సాయాన్ని ముడుపుగా సరస్వతీ విద్యా మందిరం అభివృద్ధికి ఇవ్వాలని పదేపదే చెప్పారు. హిందూపురంలో రానున్న రోజుల్లో కాషాయ బంధం ఏర్పడనుందని పరోక్షంగా తన రాజకీయ అరంగేట్రం గురించి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యాభారతి సంఘటనా మంత్రి కన్నాభాస్కర్, అనంతపురం సమితి కార్యదర్శి పరుచూరి రమేష్, గోపాలకృష్ణ, రాధాకృష్ణ, బిజెపి నాయకులు కెవి చలపతి, రమేష్‌రెడ్డి, ఆర్టీసి జగదీష్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

## -లేపాక్షి శిల్పకళ అద్భుతం -హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు



లేపాక్షి ఆలయాన్ని సందరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి

**లేపాక్షి, జనవరి 27 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి మన్మధ రావు శనివారం సందర్శించారు. న్యాయ మూర్తి దంపతులకు సబ్ కలెక్టర్ అపూర్వ భారత్, హిందూపురం ఎడిజె శైలజ, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి, డిఎస్‌పి కంజాక్షన్‌లు ఏపి టూరిజం గెస్ట్ హౌస్‌లో పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్, ఇఒ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయ చరిత్రను న్యాయమూర్తి దంపతులకు వివరించారు. అనంతరం వీరభద్రస్వామికి దుర్గాదేవికి న్యాయమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి శాలువా కప్పి పూలమాలతో సత్కరించి నంది చిత్రపటాన్ని వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, తహశీల్దార్ బాబు, వివిఆర్ఒ రమేష్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

# జగనన్న సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

## - టిడిపి ప్రభుత్వంలాగా జన్మభూమి కమిటీలు వద్దు - స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

**పెనుకొండ, జనవరి 27 ప్రభాతవార్త**

జగనన్న సంక్షేమ పాలనకు మద్దతివ్వండి అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. శనివారం మండలంలోని నాగలూరు, అడదాకులపల్లి, శెట్టిపల్లి, గోనిపేట తదితర పంచాయితీల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజల్లో జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోతున్నాయన్నారు. గతప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరును దోచుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి గీతారెడ్డి, మండల కన్వీనర్ నాగలూరు బాబు రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి

# అభివృద్ధి కే పట్టం కట్టండి

## - పొదుపు సంఘాల - మహిళలకు రూ.15.48 కోట్ల చెక్ అందజేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం, జనవరి 27 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ఆవిష్కరణ కార్యక్రమం ధర్మవరం పట్టణం ప్రభుత్వ కాలేజీ మైదానంలో 18,747 పొదుపు సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 2006లో నేను ధర్మవరం రాజకీయాల్లోకివచ్చినప్పుడు పట్టణం ఎలా అద్వాన స్థితిలో ఉండేది గమనించాలని గుడ్‌మార్నింగ్ ప్రోగ్రాంద్వారాప్రజలకు ఇంటింటికీవెళ్లి సమస్యలుగుర్తించి పరిష్కరించానా..? లేదా..? అన్నది మీరు గమనించాలని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత పట్టణాభివృద్ది దచేసిన వధంగా నాతర్వాత వచ్చిన ఏ ఎమ్మెల్యే అయినా చేసి ఉంటే నన్ను ఆదరించండి.. నేను మీకు మీ కుటుంబాలకు మంచి చేశాను. అనిపిస్తే ఆదరించి ఓటేయండి ఎమ్మెల్యే కేతిరెడ్డి తెలిపారు. 14 సంవత్సరాల చంద్రబాబు హయాంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల సమయంలో చెప్పిన హామీని ఎందుకు నెరవేర్చ లేదని ఆ రోజుల్లో డ్వాక్రా మహిళలకు మంచి చేయని వ్యక్తి ఈరోజు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీఅనే పథకంద్వారా మంచి చేస్తారట.. ఇది నమ్మ దగ్గ విషయమేనా అని విమర్శించారు. జనం బాగుపడాలంటే మళ్లీ జగనే రావాలీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ జగన్‌ని సీఎం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మహిళలకు కోరుతూ.. మహిళ సంఘాల రూ.15.48కోట్ల మెగాచెక్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి కమిషనర్ బండి శేషన్న, జడ్పి వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి వైస్ చైర్మన్ జయరాంరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

# జటాయువు మోక్ష ఘాట్‌కు మోక్షం ఎప్పుడో ?



ముళ్లపొదలతో నిండిపోయిన జటాయువు మోక్షఘాట్ దృశ్యాలు

**లేపాక్షి, జనవరి 27 ప్రభాతవార్త**

శతాబ్దాల చరిత్ర కలిగిన లేపాక్షి సమీపంలోని జటాయువు మోక్షఘాట్‌కు మోక్షం ఎప్పుడు లభిస్తోందని పలువురు స్థానికులు ఎదురుచూస్తున్నారు. రామాయణం కాలంలో రాముడుసీత అరణ్యవాసం చేస్తున్న సమయంలో రావణుడు సీతమ్మను అపహరించుకుపో తున్న సమయంలో సీతమ్మ ఆర్తనాదాలు విన్న జటాయువు లేపాక్షి ప్రాంతంలో రావణుడిని అడ్డుకున్నట్లు స్థానిక చరిత్రలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో రావణాసురునికి జటాయువుకు మధ్యజరిగిన యుద్ధంలో జటాయువు రెక్కలుపోగొట్టుకుని రామనామ జపంచేస్తూ ఈ ప్రాంతంలో పడిపోయిందని శ్రీరామచంద్రుడు సీతమ్మను వెతుకుతూ దక్షిణభారత దేశానికి రాగా లేపాక్షి సమీపంలో తుదిశ్వాస విడిచేందుకు సిద్ధంగా వున్న జటాయువును చూసి శ్రీరామచంద్రుడు చలించిపోయాడట. జటాయువును లేపక్షి అనిపిలిచాడని కాల క్రమేనా లేపాక్షిగా పేరొందినట్లు స్థానికచరిత్రలు చెబుతున్నాయి. ఆనాడే శ్రీరామచంద్రుని ఆజ్ఞ మేరకు జటాయువు చనిపోయిన ప్రాంతంలోనే ఖననం చేయడం జరిగిందట. ఆ ప్రాంతం ఆనాటి నుండి జటాయువు మోక్షఘాట్‌గా పేరుపొందింది. ఆ తరువాత కాలంలో జటాయువు మోక్షఘాట్ ఈ ప్రాంతప్రజలు పూర్తిగామరిచిపోయారు. గత ఐదేళ్ల క్రితం లేపాక్షిచరిత్రతెలిసిన కొందరు పెద్దలువిషయాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో టిటిడిమోక్షఘాట్ ప్రాంతంలో శ్రీసీతారాములఆలయం జటాయువుకోసం మరొక ఆలాన్నినిర్మించేందుకు నిధులుకూడా కేటాయించారు. తమిళనాడుకు చెందిన ఒక కాంట్రాక్టర్ జటాయువు ఘాట్‌లో ఆలయం నిర్మాణాలను చేపట్టారు. అనుకోని విధంగా సంబంధిత కాంట్రాక్టర్ మృతి చెందడంతో ఆలయనిర్మాణం గతరెండేళ్లుగా ఆగిపోయాయి. ప్రస్తుతం ఆప్రాంతమంతా ముళ్లపొదలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆలయ నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. ఆలయ నిర్మాణం ఆగినప్పటి నుండి అటు టిటిడి గాని, ఇటు స్థానికులు గాని ఆ నిర్మాణాల జోలికి వెళ్లలేదు. ఇటీవల లేపాక్షి ఆలయానికి కమిటీ ఏర్పడింద ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. జటాయువు ఘాట్ లేపాక్షి ఆలయంలో అంతర్భాగమే. ఇప్పటికైనా ఆలయానికి నూతనంగా చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన రామానందన్ జటాయువు మోక్షఘాట్ విషయంలో చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# రా కదలిరా కార్యక్రమానికి బయల్దేరిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్..

## - నారాచంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.. - పెరుమాళ్ల జీవానందరెడ్డి



రా కదలి రా కార్యక్రమానికి బయల్దేరి వెళ్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రా కదలిరా కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో గుంతకల్లు పట్టణం తన నివాసం నుంచి బయల్దేరుతున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్లజీవానందరెడ్డి పేర్కొన్నారు. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రకటన భవిష్యత్తుకి గ్యారెంటీలోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటారన్నారు. మహాశక్తి, అన్నదాన, బిసిలకు రక్షణ చట్టం, యువ గళం, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్ ఈ సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. రాకదలిరా బాబు ఏర్పాటు చేసిన ప్రతి చోటా వస్తున్న జనసంద్రాన్ని చూసి వైసీపీ నాయకులలో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. అందుకనే ప్రతిచోటా ఎమ్మెల్యేఅభ్యర్థులను మారుస్తున్నారన్నారు. ఎన్ని చేసినా వైసీపీని భూ స్థాపితం చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సునామీ ఉరవకొండ నుండే మొదలైంది..!

## -'రా కదలిరా' సభకు వచ్చిన జన ప్రభంజనమే ఇందుకు నిదర్శనం
## -బహిరంగ సభలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
## -జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్య
## -జీబీసీ కింద రూ.300 కోట్ల పంటనష్టానికి జగన్, విశ్వలే కారణమని ఆరోపణ



'రా కదలిరా' బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సునామీ ఉరవకొండ నుండే మొదలైందని జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండలో శనివారం జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరుకాగా సభలో ఆయన వేలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండలో జరిగిన సభ జిల్లా ప్రజల గళం, స్వరం



వినిపించే వేదికైందన్నారు. అనంతపురం జిల్లాలో టీడీపీ జండా తప్ప మరే జండా కనిపించదన్నారు. 30 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో తనను ఎంతో మంది ప్రభావితం చేశారని అందులో ముఖ్యులు చంద్రబాబు అన్నారు. ఆయన యూనివర్సిటీలో తానూ ఒక విద్యార్థిని కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను 28 ఏళ్ళ వయసులో టీడీపీ జండా పట్టుకున్నానని 1994లో జరిగిన ఎన్నికల్లో 18వేల ఓట్ల మెజార్టీతో ఉరవకొండ ప్రజలు తనను గెలిపించారన్నారు. చంద్రబాబు చలువ, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకోగలిగానన్నారు. 1995లో చంద్రబాబు సీయంగా ఉన్న సమయంలో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపక చేసి పనులు ప్రారంభించామన్నారు. 50వేల ఎకరాలకు నీళ్లిచ్చే సామూహిక బిందు సేద్యం జగన్ పాలనలో అటకెక్కిందని ఏవీను ప్రదర్శించగా చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. చంద్రబాబునాయుడు నీళ్లిచ్చి ఈ ప్రాంతం అభివృద్ధి దోహదపడ్డారన్న ఎమ్మెల్యే నీళ్లిస్తే బంగారం పండించే సత్తా ఈ ప్రాంత రైతుల సొంతమని పలు ఉదాహరణలు చెప్పారు. లక్షలు, కోట్లుసంపాదించే అవకాశాలు కల్పించే నాయకుడు చంద్రబాబు కావాలో మనమిచ్చే మందు బాటిల్ డబ్బుతో ప్రభుత్వాన్ని నడిపే జగన్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసు దాన్నిసక్రమంగా వినియోగించడమూ తెలుసన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఈ ప్రాంత రైతులు సుభీక్షంగా ఉన్నారని మొన్న జరిగిన ఆసరా సభలో అన్నారని జీబీసీ కింద 300 కోట్ల రూపాయల పంటలు రైతులు నష్టపోవడానికి చేతకాని అతనితోపాటు జగనే కారణమని ఆరోపించారు. విశ్వ అంటే భూ కబ్జాలు గుర్తుకు వస్తాయని విమర్శించారు. నియోజకవర్గంలో రోడ్లు వేయించింది తామేనని డిగ్రీ, జూనియర్ కళాశాల భవనాలు కట్టించింది, నియోజకవర్గానికి 18వేల ఇళ్లను మంజూరు చేయించింది, ఆర్టీసీ డిపోను కట్టించింది, చెరువులకు నీళ్లిచ్చింది తామేనన్నారు. కాలువల్లో గంప మన్నుఎత్తేయని జగన్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. జగన్ బ్రాండు లిక్కర్ తాగి చనిపోయిన కుటుంబాలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు అన్నివర్గాల ప్రజలు వైసీపీను గద్దెదించేందుకు వేచి చూస్తున్నారన్నారు. జగన్ బురద నుంచి వచ్చిన వ్యక్తని తన బురదను అందరికీ అంటిస్తున్నాడని అందులో భాగమే చం ద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టించడమన్నారు. ప్రజలకు ఉచితంగా ఇసుక ఇచ్చినందుకు, తక్కువ ధరకే మద్యం ఇచ్చినందుకు, స్కిల్ డెవలప్‌మెంట్ తీసుకొచ్చి నైపుణ్యానికి కృషి చేయడమే ఆయన చేసిన నేరాలన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయిన లిఫ్టు ఇరిగేషన్లు ప్రారంభిస్తామని, గార్మెంట్ పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని, చేనేతలకు పూర్వ వైభవం తెస్తామని, షాదీఖానా పూర్తీ చేస్తామని ప్రకటించారు. 1994 ఫలితాలు 2024లో పునరావృతం కాబోతున్నాయని ఉరవకొండలో టీడీపీనే గెలుస్తుందని రాష్ట్రంలోనే టీడీపీ కూటమే అధికారంలోకి

# జగన్ పాలనలో కష్టనష్టాలుపడ్డ ప్రతి ఒక్కరూ నాకు స్టార్ క్యాంపెయినర్లే..!

**మొదటిపేజి తరువాయి...** చేరుకొని అక్కడినుండి పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

**జగన్ హ్యాపీగా దిగిపోతానంటున్నాడని ఎద్దేవా :**

ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు తెలిసి పోయిందని అందుకే హ్యాపీగా దిగిపోతానని అంటున్నాడని చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. జగన్ మొన్ననే ఓటమిని అంగీకరించాడన్నారు. 2021లో ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేరన్న జగన్ 2022లో ఫ్లీజ్..ఫీజ్ అని అన్నాడని, 2023లో నాకు ఎవరూ లేరు మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడని, 2024లో ఇప్పుడేమో హ్యాపీగా దిగిపోతానంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో టీడీపీ-జనసేన గాలి వీస్తోందన్న చంద్రబాబు జగన్ మీటింగులకు రా కదలిరా మీటింగులకు పోలికే లేదన్నారు. జగన్ విశాఖలో 'సిద్ధం' పేరుతో మీటింగు పెట్టారని ఆయన్ను దించడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. జగన్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని 74 రోజులు ఓపిక పడితే రాష్ట్రానికి పట్టిన శని విరుగడవుతుందన్నారు. జగన్ 5 సంవత్సరాల పాలలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనుబడిపోయిందని విమర్శించారు.

**ప్రతి ఎకరాకు నీళ్ళు ఇవ్వాలన్నదే నా లక్ష్యం :**

రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రతి ఎకరాకు నీళ్ళు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని చంద్రబాబునాయుడు అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని ముందుకెళ్లామని రాష్ట్రంలో పేదరికం ఉన్న జిల్లాలు అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలని వాటి అభివృద్ధి కోసం తాను శ్రమించానని అన్నారు. హంద్రీనీవాకు 4,500 కోట్లు ఖర్చు పెట్టి పరుగులు పెట్టించానని, జీడిపల్లి, భైరవాణితిప్ప, పేరూరు, చెర్లోపల్లి, మారాల రిజర్వాయర్లు నిర్మించి, జీబీసీను ఆధునీకరించామన్నారు. హంద్రీనీవా వెడల్పు చేపట్టి పట్టిసీమ ప్రాజెక్టు తీసుకొచ్చి క్రిష్టా డెల్టాకు వృధాగా వెళ్లే 150 టీఎంసీల నీటిని, పొదుపుచేసి అనంతపురానికి ఇచ్చానన్నారు. గోదావరి నుండి 300 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో పోతోందని ఆ నీటిని జిల్లాకు తీసుకురావాలని ప్రయత్నించానన్నారు. రైతులకు 90శాతం రాయితీతో డ్రిప్ ఇచ్చామని అనంతపురం జిల్లాలో నీళ్లు ఉంటే గోదావరి జిల్లాలు కూడా పోటీ పడలేవని ఇక్కడ వాణిజ్య పంటలు సాగవుతాయన్నారు. వ్యవసాయాన్ని ఆధునికరించాలని ఉరవకొండ ప్రాంతంలో 50వేల ఎకరాలకు నీళ్ళు ఇవ్వాలని 890 కోట్లతో తెచ్చిన సామూహిక బిందు సేద్యాన్ని జగన్ వదిలేసిన ఫలితంగా 30కోట్లు విలువైన సామాగ్రి పాడైందన్నారు. ఉల్లిగడ్డకు ఆలుగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి జగన్‌కు వ్యవసాయం అంటే ఎంటో తెలియదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాత బీమాను ప్రారంభిస్తామన్న చంద్రబాబు అన్నదాత పథకం కింద 20వేల రూపాయలు అందిస్తామన్నారు.

**డీఎస్సీ ఏదీ..జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్? :**

జగన్ ప్రభుత్వంలో డీఎస్సీ ఊసే లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని చంద్రబాబు విమర్శించారు. తాను అధికారంలో ఉన్నపుడు రాష్ట్రంలో వేల సంఖ్యలో టీచర్ పోస్టులు భర్తీచేసి ఐటీను అభివృద్ధి చేస్తే జగన్ వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్, మెడికల్, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీలు తాను తీసుకొచ్చానని మొన్న ప్రధాని ప్రారంభించిన కస్టమ్స్ అకాడమీ కూడా తాను తెచ్చిందేనన్నారు. కియా పరిశ్రమ తానే తెచ్చానని నేడు 12 లక్షల కార్లు ఇక్కడి నుండే తయారై దేశ విదేశాల్లో తిరుగుతున్నాయంటే తానే కారణమన్నారు. జగన్ అమర్‌రాజా కంపెనీను రాష్ట్రం నుండి తరమేశాడని ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాలేదన్నారు. 16 లక్షల కోట్లు తెచ్చానని దాంతో పరిశ్రమలు ఏర్పాటు అయివుంటే నేడు 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని, బాబు రావాలంటే సైకిలెక్కాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన జండాలు పట్టుకొని 74 రోజులు కష్టపడితే అధికారం మనదేనన్నారు. పేదరికంలేని సమాజం చూడాలన్నదే తన లక్ష్యమన్న చంద్రబాబు 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుపాలన్నదే తన ఆశయమన్నారు. వచ్చే 5 సంవత్సరాల్లో ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. వర్క్ అట్ హోం పాలసీ తీసుకొచ్చి ఇంట్లో కూర్చొని పనిచేసే కార్యక్రమం చేపడతామని ఇష్టం ఉంటే బయటకు వెళ్లి పనిచేసేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తానన్నారు. రాష్ట్రంలో గాలిమరలు, సోలార్ పవర్‌ను తానే తీసుకొచ్చానన్న చంద్రబాబు విద్యుత్‌లో అనేక సంస్కరణలు తెచ్చి 2014లో తాను అధికారం చేపట్టేముందు ఉన్న విద్యుత్ కొరతను అదిగమించామన్నారు. 9వేల మెగావాట్ల నుడి 19వేల మెగావాట్లకు విద్యుత్ ఉత్పత్తి పెంచానన్నారు. జగన్ నేడు 9 సార్లు కరెంటు చార్జీలు పెంచాడని తద్వారా ప్రజలపై 56వేల కోట్లు భారం వేశాడన్నారు. రైతులే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేస్తానని అన్నారు.



**జండా పట్టినా, జై కొట్టినా టీడీపీ కార్యకర్తలపై కేసులు :**

జగన్ పోలీసులను అడ్డుపెట్టుకొని టీడీపీ కార్యకర్తలను వేధిస్తున్నాడని చంద్రబాబు వాపోయారు. టీడీపీ కార్యకర్తలపై జండా పట్టినా, జై కొట్టినా అక్రమ కేసులు పెట్టించి పోలీస్ వ్యవస్థను తన అనుబంధ సంస్థగా మార్చేశాడన్నారు. కార్యకర్తల బాధలు కష్టాలు చూశానని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. ఏ గ్రామంలో ఏం జరుగుతుందో తనకు పూర్తీ సమాచారం ఉందని టీడీపీ కార్యకర్తలను ఏ అధికారి ఇబ్బంది పెట్టాడో తెలుసని అధికారంలోకి రాగానే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నాడు డీజీపీ సవాంగ్‌ను కూడా జగన్ వాడుకొని వదిలేశాడని పోలీసుల్లో పరివర్తన రావాలని మీరు విధులను మీరు ఎవ్వరి ఒత్తిడులకు తలొగ్గకుండా నిర్వర్తించాలన్నారు. వైసీపీ గుండాలు జాగ్రత్తగా ఉండాలని మీ అరచకాలకు భయపడే పార్టీ టీడీపీ కాదన్నారు.

**అధికారంలోకి రాగానే రూ.3వేల నిరుద్యోగ భృతి :**

రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా నెలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది పిల్లలున్నా అందరికీ ఏడాదికి 15,000 రూపాయలు ఇచ్చే బాధ్యత తనదన్న చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మహిళల్ని మహాశక్తులుగా తయారు చేసే బాధ్యత తనదన్నారు. సైకో జగన్ అందరి జీవితాల్లో అంధకారం నింపాడని విమర్శించారు. బీసీలకు సబ్ ప్లాన్ తెస్తామని దళితులు, మైనార్టీలకు అండగా ఉంటామన్నారు. మాదిగలకు ఏబీసీడీ వర్గీకరణ తానే చేశానని ఇప్పుడు ప్రధాని ఇందుకు అడుగులు వేస్తున్నాడని తన మద్దతు ఉంటుందన్నారు. జగన్ తీసుకొచ్చిన నల్ల చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేస్తామని ప్రకటించారు. జగన్ మళ్లీ వస్తే మీ ఆస్తులు మీవి కాకుండా పోతాయని ప్రాణాలకు, ఆడబిడ్డలకు రక్షణ కరువవుతుందన్నారు. వైసీపీ కార్యకర్తలు ఆంబోతుల్లా వ్యవహరిస్తున్నారని ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని జిల్లాలో జరిగిన ఒక ఉదంతాన్ని వివరించారు.

**మంత్రి, ఎమ్మెల్యేలు, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు :**

సభలో చంద్రబాబు నాయుడు జిల్లాకు చెందిన శిశు సంక్షేమ మంత్రి ఉషశ్రీ చరణ్‌తోపాటు పలువురు ఎమ్మెల్యే, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేను విమర్శించి పలు ఆరోపణలు చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అక్రమాల్లో విశ్వరూపం చూపుతున్నాడని ఎక్కడ లేఅవుట్లు వేసినా ఆయనకు కప్పం కట్టాలన్నారు. గాలిమరల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డుల జీతాల్లోనూ ఆయనకు వాటాలున్నాయన్నారు. తనయుడు ప్రణయ్‌రెడ్డి నకిలీ ఎన్ఓసీలు సృష్టించి మహిళల భూములు కొట్టేశాడన్నారు. మంత్రి ఉషశ్రీ చరణ్ కరప్షన్ క్వీన్ అని విమర్శించిన ఆయన ఇసుక దందా, తక్కువ రేటుకు భూములు కొని ఇంటి పట్టాలకు ప్రభుత్వానికి ఎకరా 25 లక్షలు చొప్పున వంద ఎకరాలు అమ్మారని ఆరోపించారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తూ ఎగిరెగిర పడుతున్నాడని ఆయన వడ్డీతో సహా చెల్లించుకోక తప్పదన్నారు. శింగనమల ఎమ్మెల్యే పద్మావతి నియోజకవర్గాన్ని ముక్కలు చేసి పంచేసిందని అందుకే ఆమెకు టికెట్టు కూడా పీకేసినా నోరు మెదపడంలేదన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కాపు కాస్తే జగన్ టికెట్టు లేదన్నాడని విమర్శించారు. గుంతకల్లు ఎమ్మెల్యే వెంట్రామిరెడ్డి రియల్ దందా, అక్రమ ఇసుక రావాణా, అక్రమ బియ్యం వ్యాపారంలో కోట్లు కొల్లగొడుతున్నారన్నారు. అనంతపురం ఎమ్మెల్యే రిటైర్మెంట్‌కు దగ్గరకు వచ్చి చిల్లరకొట్టుడు కొడుతున్నాడని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, కె.ఈరన్న, ఆర్.జితేంద్రగౌడ్, బి.కె.పార్థసారథి, హనుమంతరాయచౌదరి, మాజీ ఎమ్మెల్సీలు దీపక్‌రెడ్డి, గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ ఇంచార్జులు ఉమామహేశ్వరనాయుడు, బండారు శ్రావణిశ్రీ, శివబాల, ఎం.ఎస్.రాజు, సినీ యాక్టర్ రాజ్‌కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు టి.సి.వరుణ్, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.